AIDS InfoNet www.aidsinfonet.org

# పెరిఫెరల్ న్యూరోపతి
# (PERIPHERAL NEUROPATHY)

**Fact Sheet Number 555**

## పెరిఫెరల్ న్యూరోపతి అంటే ఏమిటి ?

ఉపరితలంపై ఉండే నాడులకు వచ్చే వ్యాధినే పెరిఫెరల్ న్యూరోపతి (పిఎన్) అంటారు. మెదడులో మరియు వెన్నుపాములో ఉన్న నాడులు తప్ప మిగతా వాటినన్నింటిని పెరిఫెరల్ నాడులంటారు.

హెచ్.ఐ.వి.తో జీవిస్తున్న వారిలో దాదాపు 30% మందిలో పెరిఫెరల్ న్యూరోపతి వస్తుంది. స్పర్శను మెదడుకు పంపే నాడీ చివరలు (ఆక్షాన్స్) పెరిఫెరల్ న్యూరోపతిలో దెబ్బతింటాయి. నాడులపై ఉండే పొర (మైలిన్) కొన్ని సార్లు దెబ్బతింటుంది. దీని వలన మెదడుకు నొప్పిని గుర్తించే సిగ్నల్స్ తీసుకొని పోలేవు.

పెరిఫెరల్ న్యూరోపతి చిన్న ఇబ్బంది నుండి సామార్థ్యాన్ని తగ్గించే బలహీనత వరకు ఉండవచ్చు. సాధారణంగా పాదాలలో మరియు కాల్లవేళ్ళలో సూదులు గుచ్చినట్లుండుట, మంట, మొద్దుబారినట్లుండుట లేదా తిమ్మిర్ల లాంటి లక్షణాలు వస్తూ మరియు పోతూ ఉంటాయి. పెరిఫెరల్ న్యూరోపతి తీవ్రమయినట్లైతే నిలుచుండడానికి మరియు నడవడానికి కష్ఠమవుతుంది.

## పెరిఫెరల్ న్యూరోపతికి కారణమేమిటి ?

హెచ్.ఐ.వి. ఇన్‌ఫెక్షన్ వలన నాడులు దెబ్బతినుట వలన గాని లేక యాంటి రిట్రోవైరల్ మందుల వలన గాని లేక అవకాశవాద వ్యాధులకు వాడే మందుల వలనగాని, లేక ఇతర అరోగ్య సమస్యల వలనగాని పెరిఫెరల్ న్యూరోపతి వచ్చే అవకాశమున్నది. అధిక వైరల్ లోడ్, మధుమేహం, 50 సంవత్సరాలకన్నా పెద్ద వయస్సు మరియు అధిక ఆల్కహాల్ సేవనం మొదలగు అంశాలు పెరిఫెరల్ న్యూరోపతికి దోహదపడుతాయి.

ఇతర అంశాలు ఏమనగా క్షయ వ్యాధి చికిత్సలో వాడే **(ఐఎన్‌హెచ్ కొకైన్)** లేదా అంఫిటమైన్, క్యాన్సర్ చికిత్స, థైరాయిడ్ వ్యాధి, విటమిన్ బి12 లేదా విటమిన్ ఇ మొదలగునవి.

చాలా హెచ్.ఐ.వి. మందులు పెరిఫెరల్ న్యూరోపతికి కారణమవుతాయి. ముఖ్యంగా డి. మందులు అనగా **డిడిఎల్** మరియు **(డి4టి)** పెరిఫెరల్ న్యూరోపతిని కలుగజేసే ప్రమాదమున్నది.

## పెరిఫెరల్ న్యూరోపతికి దోహదపడే ఇతర మందులు–

- డాప్సోన్ (న్యూమోసిస్టిస్ కారొనీ న్యుమోనియా **(PCP)**
- ఐసోనియాజిడ్ (క్షయ వ్యాధి చికిత్సలో వాడే **(INH)**
- మెట్రోనిడజోల్ (అమీబిక్ డైసెంట్రీ) మరియు మైక్రోస్పోరిడియోసిస్)
- విన్‌క్రిస్టైన్ (కపోసి సార్కొమా – **KS**) మరియు నాన్ హడ్‌కిన్స్ లింఫోమా)
- జడోవుడైన్ **(AZT)** అబాకవీర్,నాన్ న్యూక్లియోసైడ్ రివర్స్ ట్రాన్స్క్రిప్టేజ్ ఇన్హిబిటర్స్ **(NNRTIs)** మరియు ప్రోటియేజ్ ఇన్హిబిటర్స్

A Project of the New Mexico AIDS Education and Training Center: Partially funded by the National Library of Medicine.
Fact Sheets can be downloaded from the internet at http://www.aidsinfonet.org

(PI) ఈ పెరిఫెరల్ న్యూరోపతిని కలుగజేస్తున్నట్లు అనిపించవు.

**పెరిఫెరల్ న్యూరోపతిని ఏ విధంగా గుర్తించవచ్చు. ?**

పెరిఫెరల్ న్యూరోపతిని గుర్చించుటకు ప్రయోగశాల పరీక్ష అవసరము లేదు. లక్షణాలు సరిపోతాయి. కాని పెరిఫెరల్ న్యూరోపతి ఎందువలన కలుగజేయబడిందో తెలుసుకొనుటకు ప్రత్యేకమైన పరీక్షలు అవసరము నాడులలో మరియు కండరాలలో సూక్ష్మ విద్యుత్ తరంగాలను కొలిచేందుకు పరీక్షలు చేస్తారు. వివిధ రకాలైన పెరిఫెరల్ న్యూరోపతి వలన విద్యుత్ తరంగాల వేగము తగ్గిపోతుంది. కాని చాలా మందిలో కచ్చితమైన ఫలితాలు వస్తాయని చెప్పలేము.

**పెరిఫెరల్ న్యూరోపతికి చికిత్స ఏమిటి ?**

పెరిఫెరల్ న్యూరోపతికి కారణమైన మందులను మానివేయాలా వద్దా అనే నిర్ణయం తీసుకొనేందుకు డాక్టర్ గారిని సంప్రదించండి. మందుల వాడుక వల్ల వచ్చిన పెరిఫెరల్ న్యూరోపతి అవుతే ఆ మందులు మానివేయుటవలన తగ్గిపోతుంది. కానీ యాదాస్థితికి రావడానికి 8 వారాలకన్నా ఎక్కువ సమయం పట్టుతుంది. ఆమందుల వాడకమును కొనసాగించుట వలన నాడులకు శాశ్విత నష్టము కలుగుతుంది.

**మందులు వాడకుండా చేసే చికిత్సలు –**

పెరిఫెరల్ న్యూరోపతి నుండి స్వస్థత పొందుటకు కొన్ని చిట్కాలు

- లూజ్‌గా ఉండే షూస్ / చెప్పులను ధరించండి.
- చాలా దూరము నడవకండి
- చాలా సమయం నిలబడి ఉండకూడదు
- ఐస్ నీటిలో మీపాదాలను ముంచి యుంచండి.

**మందులతో చేసే చికిత్స –**

నాడులకు కలిగిన నష్టాన్ని ఏ మందులు పూడ్చలేవు. కాని చాలా మందుల వాడుకను పరిశోధించారు.

- లామోట్రిజైన్, మూర్ఛ వ్యాధికి వాడే మందులు మంచి ఫలితాల నిచ్చినట్లు అధ్యయనాల వలన తెలుస్తుంది.
- రికాంబినెంట్ హ్యూమాన్ నర్వ్ గ్రోత్ ఫ్యాక్టర్ **(rhNGF)** తో పరీక్షలు జరిపారు. కాని ఇది అభివృద్ధి పరచబడలేదు.
- దెబ్బతిన్న నాడి పోగులను టోపిరమేట్ మరమ్మత్తు చేస్తున్నట్లు కనబడుతుంది.
- యల్- అసిటైల్-కార్నిటైన్ / అసిటైల్-యల్-కార్నిటైన్ లేదా అసిటైల్ కార్నిటైన్ అని కూడా పిలుస్తారు. ఇది మంచి ప్రారంభ ఫలితాలు ఇచ్చింది. కొన్ని మందుల వాడుక వలన పెరిఫెరల్ న్యూరోపతిలోని నొప్పి తగ్గుతుంది.
- అల్ప తీవ్రత గల నొప్పి – ఐబుప్రోఫెన్ ను వాడవచ్చును.
- మధ్యస్థ తీవ్రత గల నొప్పి – అమిట్రిప్టిలిన్ లేదా నార్‌ట్రిప్టిలైన్ లను వాడవచ్చు. ఈ యాంటి డిప్రెసెంట్ మందుల వలన మెదడు యొక్క సిగ్నల్స్ పంపే సామర్థ్యం పెరుగుతుంది. న్యూరోన్టిన్ (మూర్ఛవ్యాధి మందు) మరియు అనెస్థెటిక్ లిడోకయిన్ కలిగి ఉన్న జెల్‌ను కూడా చికిత్సలో వాడవచ్చును.

- తీవ్రమైన నొప్పి లక్షణాలు– కోడియెన్ లేదా మెథడోన్‌లను వాడవచ్చును. ప్రెగబాలిన్ లాంటి మూర్ఛవ్యాధికి వాడే మందును తీవ్రమైన నొప్పి తగ్గించేందుకు వాడవచ్చును.

ప్రయోగించబడిన ఇతర మందులు ప్యాచెస్. ఈ ప్యాచెస్‌నందు నొప్పి హరించే అనెస్థటిక్ లిడోకయిన్ లేదా కాప్సేసిన్ లాంటి రసాయనాలు ఉంటాయి.

**ఆహార చికిత్సా విధానం** – మధుమేహం వలన కలిగే పెరిఫెరల్ న్యూరోపతి చికిత్సలో ఉపయోగించే ఆహార చికిత్స పై అధ్యయనాలు నిర్వహించబడినవి.

1. **బి విటమిన్స్** – మధుమేహంతో వచ్చే న్యూరోపతి చికిత్సకు బి విటమిన్‌లు ఉపయోగపడుతాయి. అవి బయోటిన్, కోలైన్, ఐనోసిటాల్ మరియు థైమిన్. వీటి వలన నాడుల సామర్థ్యం పెరుగుతుంది.

2. అల్ఫా – లిపోయిక్ ఆమ్లము – ఇది నాడులకు ఇన్‌ఫ్లమేషన్ రాకుండా రక్షణ నిస్తుంది.

3. గామా – లినోలెనిక్ ఆమ్లము – మధుమేహం వలన నాడులకు కలిగిన నష్టాని కూడా సరిచేసే సామర్థ్యము కూడా గామా లినోలెనిక్ ఆమ్లమునకు ఉన్నట్లు గుర్తించబడింది.

**అయస్కాంతాలు** – అయస్కాంతము ఉన్న సాక్స్ ధరించుటవలన మధుమేహం వలన వచ్చిన న్యూరోపతి నుండి స్వస్థత చేకూరినట్లు అధ్యయనాల వలన తెలుస్తుంది. ఇతర కారణాల వలన కాళ్ళలో నొప్పి తగ్గించుటలో అవి తక్కువ సామర్థ్యాన్ని ప్రదర్శించాయి.

ఇతర సమాచార వనరులు – అధిక సమాచారం కొరకు న్యూరోపతి అసోసియేషన్ యొక్క వెబ్‌సైట్ http://www.neuropathy.org మరియు జాన్. ఎ. సెన్నెఫ్ వ్రాసిన నంబ్ టోస్ అండ్ ఏకింగ్ సోల్స్ – కోపింగ్ విత్ పెరిఫెరల్ న్యూరోపతి అనే పుస్తకాన్ని చదవండి.

**ముగింపు సమాచారం**

పెరిఫెరల్ న్యూరోపతి ఒక నాడులకు సంబంధించిన వ్యాధి. పాదాలలో, కాళ్ళలో మరియు వేళ్ళలో ఒక వింతైన స్పర్శకు పెరిఫెరల్ న్యూరోపతి కారణము. దీని వలన నొప్పికూడా ఉండవచ్చు. మామూలు నొప్పి మొదలుకొని నిలుచుండలేనంత నొప్పి దీనిలో యుండవచ్చు.

పెరిఫెరల్ న్యూరోపతి లక్షణాలు ఏమైనా మీలో కనిపిస్తే వెంటనే మీ డాక్టర్ గారికి చెప్పండి.దీనికి కారణమైన ఏమందునైనా మీరు ఆపివేయవలసి ఉంటుందేమో అలాకాని యెడల న్యూరోపతికి కారణాలు తెలుసుకొనుటకు పరీక్షలు నిర్వహించవలసి యుంటుంది. వివిద రకాలైన పెరిఫెరల్ న్యూరోపతికి వేరు వేరు చికిత్సా విధానాలు ఉన్నవి.

పెరిఫెరల్ న్యూరోపతిలో కలిగే నొప్పి నివారణకు మందులు వాడవచ్చును. అనేక ఆహార చికిత్సా విధానాల వలన నాడులకు జరిగిన నష్టాన్ని మరమ్మత్తు చేయవచ్చు.

సవరించిన తేది సెప్టెంబర్ 22, 2007.